## నాకు నా పిల్లలకు ప్రాణహాని ఉంది

**మానవ హక్కుల కమిషన్‌ని ఆశ్రయించిన మాజీ ఎంపిటిసి**



**యాచారం అక్టోబర్ 23,ప్రభాతవార్త :** యాచారం గ్రామ మాజీ ఎంపిటిసి తెరిటి లక్ష్మమ్మ తనకు,తన పిల్లలకు ప్రాణహాని ఉందని యాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....తన సోదరుడు నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్నాడని భూతగాదాల వల్ల తనకు ,తన పిల్లలను బెదిరింపులకు గురి చేస్తూ ఫోన్లు చేస్తున్నాడని ,ఫోన్లో ఇష్టానుసారంగా మాట్లాడుతూ... భయపె డుతున్నాడని అన్నారు. కావున తనకు తన పిల్లలకు ప్రాణహాని ఉందని తమ ప్రాణాలను రక్షించాలని తన సోదరుడు వారి కుటుంబ వల తమకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా రక్షించాలని ఆమె కోరారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

**కీసర,అక్టోబరు23,ప్రభాతవార్త:** మండలం లోని చీర్యాలలో గల గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వ హిస్తున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వ హణను బుధవారం మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్ తనిఖీ చేశారు. పరీక్ష ప్రశాంతంగా జరుగుతుందా, సీసీ కెమె రాలు పని చేస్తున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనం తరం పరీక్ష గదులలో తిరిగి పరీక్ష నిర్వహణ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సూసర్ల ఉదయ్‌కుమార్,ఎగ్జామ్స్ కంట్రోలర్ దేవయ్య,కీసర తహశీల్దార్ అశోక్‌కుమార్,సిఐ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ గౌతమ్‌కుమార్

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పదేళ్ల జైలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 23) :** మద్యం మత్తులో వాహనం నడిపి ఒకరి మృతికి కారణమైన వ్యక్తికి తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టు పదేళ్ల జైలు శిక్షతో పాటు 23 వేల రూపాయల జరిమానా విధించింది. ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన బోడంపాటి గోవర్ధన్ 2021 ఏప్రిల్ 10న వ్యక్తిగత పనిపై షాద్‌నగర్ వచ్చి తిరుగు ప్రయాణంలో నాగులపల్లి గ్రామానికి చెందిన కావలి శ్రీను అలియాస్ శ్రీనివాస్ ఆటోలో ఎక్కాడు. ఆ సమయంలో ఆటోలో బోడంపాటి గోవర్ధన్‌తో పాటు సత్తమ్మ, చంద్రకళ, మహేష్‌లు ప్రయాణిస్తున్నారు. షాద్‌నగర్ నుండి నాగులపల్లికి వెళ్లే రహదారిలో అతివేగంతో ఆటో నడుపడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో బోడంపాటి గోవర్ధన్‌కు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ట్రైడెండ్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోవర్ధన్ అదేరోజు రాత్రి మృత్యువాత పడ్డాడు. ప్రమా దం జరిగిన విషయమై పట్టణంలోని భగీరథ కాలనీకి చెందిన గోవర్ధన్ బంధువు అయిన కందూరి కృష్ణయ్య గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మద్యం తాగి అతివేగంగా, నిర్లక్ష్యంగా ఆటో నడపడంతోనే ప్రమాదం జరిగిందని అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన ఎల్‌బీనగర్ లోని తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టు ఆటో డ్రైవర్ కావలి శ్రీనును నేరస్థ డిగా పరిగణించి పదేళ్ల జైలు శిక్షతో పాటు 23 వేల రూపాయల జరిమానా విధించింది.

## రాజకీయ నాయకులతో తహశీల్దార్ సమావేశం




**కొడంగల్, అక్టోబర్ 23ప్రభాతవార్త** ఓటరు జాబితాలో మీ పేరు ఉందా లేదంటే వెంటనే నమోదు చేసుకో వాలని తహశీల్దా ర్ విజయ్‌కుమార్ తెలి పారు. ఓటు నమోదు, ఓటరు జాబితా సవర ణకు ఎన్నికల సంఘం అవకా శం కల్పించిందన్నారు.త్వరలో జరిగే గ్రా మ పంచాయతీ,మున్సిపల్ ఎన్ని కల నేపథ్యంలో 18 ఏళ్ళు నిండిన ప్ర తి ఒక్కరు ఓటరుగా నమోదు చేసు కోవాలని సూచించారు. అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఇఎస్ఐ ఆస్పత్రికి లైన్ క్లియర్ !

- త్వరలో కార్మికులకు డిస్పెన్సరీ ఏర్పాటు
- తాండూరు పాత మున్సిపల్ ఆఫీసు ఖరారు
- ప్రభుత్వానికి సమగ్ర నివేదిక
- ఫలించిన ఎమ్మెల్యే , కృషి



ఈఎస్ఐ కోసం పాత మున్సిపల్ ఆఫీసు



భవనాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** నాలుగు దశా బ్దాల ఈఎస్ఐ ఏర్పాటు కల సాకారం దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగం పెంచాయి. తాండూరు పట్టణంలోని పా త మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేసినట్లు సమాచా రం. కేంద్ర ప్రభుత్వం వద్ద ఈఎస్ఐ ఏర్పాటుకు సరిపడా నిధులు ఉన్నందున ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి పెరిగిం ది. తాండూరు పట్టణంలోని బవవణ్నకట్ట వద్ద గల ఖాళీగా ఉన్న బాలిక వసతిగృహం భవనాన్ని కూడా అధికారులు పరి శీలించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున భూసేక రణకు సబ్‌కలెక్టర్ స్థాయి అధికారి నాగేశ్, ఈఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ మహేష్‌కుమార్, ఫైనాన్స్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ లాల్‌సింగ్, ఈఎస్ఐ డాక్టర్ కార్తీక్, ఇంజనీరింగ్ విభాగం జే ఈ శంకరయ్య తాండూరును సందర్శించారు. జిల్లా ప్రభు త్వ ఆసుపత్రికి, ఇటు బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్‌కు చేరువలో ఉన్నందున పాత మున్సిపల్ భవనం సౌకర్యంగా ఉందని గుర్తించారు. చివరకు దీనినే ఈఎస్ఐ డిస్పెన్సరీకి ఖరారు చే స్తారని భావిస్తున్నారు. ఆఫీసులోని గదులను, పరిసరాలను పరిశీలించారు. డాక్టర్ల గది, టాయిలెట్లకు తాత్కాలిక మర మ్మతులు పూర్తి చేయనున్నారు. సుమారు 60 ఏండ్ల క్రితం నిర్మించిన పాత మున్సిపల్ ఆఫీసు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంటోంది. పలుచోట్ల మరమ్మతులు అవసరమని ఇంజ నీరు శంకరయ్య గుర్తించారు. సమగ్ర నివేదికను ప్రభుత్వాని కి అందజేసిన తర్వాత ఈఎస్ఐని అందుబాటులోకి తీసుకు రానున్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రత్యేక కృషి ఫలితంగా డిస్పెన్సరీ అందుబాటులోకి తీసుకురానున్నారు. శాశ్వత భవనం కోసం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు పరిసరాలలో స్థలం కేటాయించేం దుకు శాసనసభ్యుడు మనోహర్‌రెడ్డి లేఖ అందజేశారు. ప్రస్తుతం హైదరాబాద్ మార్గంలో గల క్యాంప్ ఆఫీసుకు ఆనుకుని మాతా శిశు కేంద్రం పని చేస్తోంది. దాని పక్కన నర్సింగ్ కళాశాల నిర్మాణం పనులు కూడా దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఈఎస్ఐ డిస్పెన్సరీని కూడా అక్కడే నిర్మిం చేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. రెండు, మూడేళ్ల తర్వాత డిస్పెన్సరీని ఈఎస్ఐ ఆసుపత్రిగా మార్చే అవకాశా లు ఉన్నాయి.

### 25 వేల మంది కార్మికుల పేర్లు రిజిస్ట్రేషన్

తాండూరు ప్రాంతంలో సుమారు 25 వేల మంది కార్మికు లు వివిధ కర్మాగారాలు, నాపరాయి, సుద్ద, సిమెంట్ పరిశ్ర మలలో పని చేస్తున్నారు. కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ పరిధిలోని స్వయంప్రతిపత్త సంస్థ అయిన ఈఎస్ఐ డిస్పె న్సరీని నెలకొల్పనున్నారు.ఈఎస్ఐ చట్టం కింద కవర్ చేయ బడిన యజమానులు కార్మికుల పేర్లను నమోదు చేయించాలి. ఉద్యోగ, కార్మికుల గరిష్ట వేతనం నెలకు రూ.21 వేలు మించకుండా, ఒక పరిశ్రమలో 10 కంటే ఎక్కువ మంది పని చేసే వారికి ఈఎస్ఐ వర్తిస్తుంది. పరిశ్రమలు, గనులే కాకుండా ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేసే ఉద్యోగులు కూ డా దీని పరిధిలోకి వస్తారు. ప్రమాదం జరిగినా, అనారోగ్యం బారినపడినా డిస్పెర్సరీలలో ప్రాథమిక వైద్య సేవలు లభి స్తాయి. అత్యవసర చికిత్సలకు ఈఎస్ఐ ఆసుపత్రికి రోగు లను తరలిస్తారు.

### ఇద్దరు డాక్టర్లు, సిబ్బంది

ఈఎస్ఐ హాస్పిటల్‌కు, డిస్పెన్సరీకి తేడాలు ఉంటాయి. ఉద్యోగ కార్మికుల స్టేట్ ఇన్సురెన్స్ కార్పొరేషన్, ఉపాధి మంత్రిత్వశాఖ నిర్వహణలో డిస్పెన్సరీ ఏర్పాటు చేస్తారు. పేర్లు రిజిస్ట్రేషన్ అయిన వారికే ప్రాథమిక చికిత్స అందజ ేస్తారు. తాండూరు డిస్పెన్సరీలో ముందుగా ఇద్దరు డాక్టర్ల ను, సరిపడా సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి విషయానికి వస్తే అక్కడ పూర్తిస్థాయి వైద్య సేవ లు అందుబాటులో ఉంటాయి. కనీసం ఆరు పడకల స్థాయి నుంచి ఆసుపత్రి ప్రారంభిస్తారు. పదుల సంఖ్యలో వైద్యులు విధుల్లో ఉంటారు. బీమా చేసుకున్న ఉద్యోగ, కార్మికుల కుటుంబ సభ్యులకు కూడా చికిత్స అందిస్తారు. డిస్పెన్సరీల నుంచి నేరుగా ఆసుపత్రికి తరలించవచ్చు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## అటవీ-రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

**వికారాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** అటవీ-రెవె న్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారము జిల్లా కలెక్టర్ కార్యా లయంలోని సమావేశ మందిరంలో అటవీ, రెవె న్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ, రెవె న్యూ రికార్డుల ప్రకారం భూ సమస్యలను రికాన్సిలేషన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అటవీ భూములు, రెవె న్యూ భూము లకు సంబంధించి అధికారులు జాయింట్ తనికి చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. మండలాల వారిగా అస్సైన్మెంట్ రిజిస్టర్ వెరిఫై చేయాలనీ, పూర్తి స్తాయీ లో తనికి చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికా రులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నా యక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అ సిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, అటవీ శాఖ అధికా రి జ్ఞానేశ్వర్, సర్వే అండ్ ల్యాండ్ అధికారి రాం రెడ్డి, ఆర్డీఓ వాసుచంద్ర, ఫారెస్ట్ రేంజ్ అధికా రులు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాల్టా చట్టానికి నిలువెల్లా తూట్లు..!

**అనుమతులు లేకుండానే 15 అడుగులకు ఒక బోరుబావి**
**18 రోజుల్లో 20 బోరుబావులు, చుట్టుపక్కల రైతులు గగ్గోలు**
**బోరుబావి డ్రిలింగ్‌ను నిలిపివేసిన ఎమ్మార్వో గౌతమ్ కుమార్**
**111 జీవోకు విరుద్దంగా 40 ఎకరాలకు, వాగులపై ప్రహరినిర్మాణం**
**డిపివోకు సమాచారం ఇచ్చినా చర్యలు నిల్**
**పంచాయతీ కార్యదర్శికి బెదిరింపులు**
**రియాల్టర్‌లకు ఓ పెద్దమనిషి వత్తాసు**



వాల్టాచట్టాన్ని ఉల్లంఘించి, ఇష్టాను సారంగా 15 అడుగులకు ఒక బోరుబావులు వేస్తున్న దృశ్యం





జీవోకు వ్యతిరేకంగా చుట్టుపక్కల రైతులకు ఇబ్బంది కరంగా 40 ఎకరాలకు పెద్ద పెద్ద పిల్లర్లతో ప్రహరిగోడ, నిర్మాణాన్ని ఆపాలని పక్కన ఉన్న రైతులు ఆవేదనతో అడుగుతున్న దృశ్యం

**మొయినాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** సురంగల్ రెవెన్యూలో వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తు ఇష్టారాజ్యాంగా 40 ఎకరాల్లో గుంటల్లో అక్రమంగా విల్లాల కోసం లే అవుట్లు చేసి, ఒక్కోక్క గుంటకు ప్రతి 15 అడు గులకు ఒక బోరుబావులు తవ్వుతున్నారు, వాల్టా చట్టం ప్రకారం ప్రతి 200 మీటర్లకు ఒక బోరుబావి వేయాలి అదికూడ, సంబంధిత మండల తహ సీల్దార్ వద్ద అనుమతుల కోసం ధరఖాస్తు చేసుకోవాలి, మండలంలోని అధికా రులు ధరఖాస్తులను పరిశీలించిన అనంతరం రెవెన్యూ అధికారులు భూగర్భ జల శాఖకు పంపించి ఆ శాఖవచ్చి టెక్నికల్ అంశాలను ఆధారంగా చేసు కొని అక్కడ నీటి ఊట ఉందంటేనే అదికూడ చుట్టుపక్కల ఇతరుల బోర్లు రెండు వందల మీటర్ల దూరం ఉంటేనే అనుమతులు ఇస్తారు, నివాస స్థలం కోసం బోర్లువేసేవారు కచ్చితంగా తహసీల్దార్ నుండి అనుమతులు తీసుకో వాలని వాల్టా చట్టం చెపుతుంది, కాని ఈ చట్టాన్ని ఏ ఒక్కరు పట్టించు కోవడంలేదు, నీళ్ల వాడకం చెట్లను సంరక్షించుకోవటం కోసం తీసుకొచ్చిన చట్టాన్ని రియల్ ఎస్టేట్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదు, భవిష్యత్ నీ టి కోసం ఉన్న చట్టాన్ని ఉల్లంఘించి, మొయినాబాద్ మండలంలోని సురం గల్ రెవెన్యూ సర్వే నెం 275 నుండి 282 సర్వే నెంబర్లలో ఉన్న దాదాపు 36 నుండి 40 ఎకరాల భూమిలో బడా బాబుల విల్లాల కోసం కొంత మం ది రియాల్టర్లు ఇష్టారాజ్యంగా బోరుబావులు తవ్వుతున్నారు, ఇదేమిటని ప్రశ్నించిన రైతులను బెదిరిస్తు ఇందులో జడ్జిలు, ఉన్నత పోలీసు అధికా రులు, ఇంకా పెద్ద పెద్ద వారు ఉన్నారని మీఅంతు చూస్తామని బెదిరిం పులకు గురిచేస్తున్నారని రైతులు అంటున్నారు, దీంతో గ్రామస్తులు, చుట్టు పక్కల రైతులు మా పంటలకు నీరు వచ్చే బోరుబావిల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయని , అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పో యింది, అక్రమంగా విలాసవంతమైన భవనాలు నిర్మించుకోవడానికి ఇష్టాను సారంగా అడుగడుగునా బోరుబావులు తవ్వుతున్నారని, ఆరోపిస్తున్నారు, ఎక్కడో నగరం నుండి వచ్చి పచ్చని పంట పొలాల్లో ఇష్టారాజ్యంగా బోర్లు వేసి భూగర్భజలాలు లాగేస్తుంటే, చుట్టుపక్కల వ్యవసాయం చేస్తు జీవనం సాగించే మా రైతుల బ్రతుకులు ఏమవుతాయన్నారు, 18 రోజుల్లో ఏకంగా 20 బోర్లు వేసారని, నీరు పడక పోతే కొన్ని వేల పీట్లు లోతుకు వేస్తున్నారని, అప్పు సప్పు చేసి, బోర్లు వేసుకోని వ్యవసాయం చేస్తున్న మా బోర్లలో నీరు రావడంలేదని వాపోతున్నారు, వీరికి అడ్డుచెప్పే నాదుడే లేడు. అయితే ఆ రియాల్టర్లు సంబంధిత అధికారులను మెప్పిస్తున్నారు, వినకపోతే కొంత మంది ప్రభుత్వంలో ఉన్న పెద్దలతో ఫోన్‌లుచేయించి బెదిరిస్తున్నారని మాట్లాడుకుంటున్నారు, దీంతో గ్రామంలోని వ్యసాయదా రులకు, గ్రామానికి భవిష్యత్‌లో నీటి ముప్పు తప్పదని, భవిష్యత్ తరాలకు నీటివూటలు లేకుండా చేసిన పాపం సంబంధిత అధికారులకే దక్కుతుం దన్నారు, వాల్టా చట్టాన్ని రక్షించే మండల తహసిల్దార్ చట్టాన్ని ఉల్లంఘిం చినందుకు వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోని వేసిన బోరుబావులను మూసివేయించి రైతులకు అండగా నిలవాలని కోరుతున్నారు, ఇది ఇలా ఉం టే పచ్చని పంటపొలాల్లో ఇష్టానుసారంగా 111 జీవోకు విరుద్దంగా చుట్టు పక్కల రైతులను ఇబ్బందులకు గురిచేస్తు, వారిని వ్యవసాయం చేయనివ్వ కుండా, వారికి వారి భూమి మూలలు వాస్తులకు కుదరకపోతే, రైతులను భూమి కావాలంటు బెదిరింపులు, వినకపోతే, ఆ భూమి పై సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి రైతులను బెదిరిస్తు ఎంతో మంది పెద్దలు ఉన్నారని మి అంతు చూస్తామనిబెదిరిస్తున్నట్లు చుట్టు పక్కల రైతులు చెబుతున్నారు, ఓ రైతు అనుమతులు లేకుండా వారి పట్ట భూమిలో నుండి మార్కింగ్‌లు చేసి భూమికి భూమి ఇస్తాము నీ భూమి ఇవ్వాలంటు బెదిరిస్తుంటే రైతులు దిక్కుతోచని పిరిస్తితి గతంలో ఓ రైతుభూమికి అడ్డంగా ప్రహరి నిర్మించి నీకు దారిలేదు, నీ భూమి మాకు ఇవ్వు నీకు భూమి ఇస్తామని రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేసి రెండు సంవత్సరాలు అయితున్నా ఇప్పటి వరకు రైతుకు భూమి కొలిచి ఇవ్వలేదని రెండే ఏళ్ళుగా నేను వ్యవసాయం చేయకుండా ఉన్నానని నాకు న్యాయం చేయాలని కోరుతున్నారు, 111 జీవోకు విరుద్దంగా చుట్టు పక్కల రైతుకు ఇబ్బందిగా ప్రహరి నిర్మిస్తే చట్టాన్ని రక్షించే పంచాయితీ అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారని గత రెండేళ్లుగా ఎంత మొ త్తుకున్నా, డిపివోకు పిర్యాదుచేసినా ప్రయోజనం లేదని, అక్రమలే అవు ట్లు చేసినవారు అధికారులను రానివ్వకుండా చేతులు తడుపుతున్నారని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు, అధికారులకు కాసులు కురవంది, ఇంత పెద్ద ఎత్తు న అక్రమంగా లే అవుట్లు చేసి మా పంట పొలాల చుట్టు పెద్ద, పెద్ద పిల్లర్‌లను వేసి అక్రమంగా ప్రహరీ నిర్మిస్తుంటే, చట్టాలను కాపాడాల్సిన పంచాయితీ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదో చెప్పాలని డిమాండ్ చేశారు, పశువులకు ఎప్పటికి త్రాగునీరు ఉండే ఎర్రగుంట వాగుకు ఇరువై పులా పెద్ద పెద్ద గోడలను కనీసం పశువులు నీరు తాగకుండా వాగు పై రెండు వైపులా ప్రహరి నిర్మిచారని, పశువులకు కూడ నీరు దోరకని దుస్థితికి మా ఊరు చేరిందని, ఇది పంచాయితీ అధికారుల నిర్లక్ష్యమేనని, మొయి నాబాద్ మండలంలో అసలు ఎంపీడివో ఉన్నాడా, ఉంటే ఎక్కడ, సురంగల్ గ్రామానికి ప్రత్యేక అధికారి అయినా ఏ నాడు మా సమస్యలను పట్టించు కోలేదని గోడును వెళ్లబోసుకుంటున్నారు, గ్రామ కార్యదర్శి అక్కడ అక్రమం గా గోడను అడ్డుకుంటుంటే మా ముందే ఆయనను నీ మీద కేసులు పెడతా మని బెదిరిస్తున్నారు, ప్రభుత్వంలో ఉన్న ఓ పెద్దమనిషి ఈ రియాల్టర్‌లకు అండగా ఉన్నాడని, ప్రభుత్వాలు, పేదల కోసం పనిచేయాలి కాని, ఆర్థిక పలుకుబడి ఉన్న పెద్దలకు కాదని, మేము లేకపోతే ఆ పెద్దమనిషి నియో జకవర్గంలో ఎక్కడ ఉన్నాడని ప్రశ్నిస్తున్నారు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, మా పై భూములు ఇవ్వాలంటు బెదిరింపులకు గురిచేస్తు న్న గుండాలకు చెందినసూపర్‌వైజర్ పై చర్యలు తీసుకుని అక్కడ అక్రమ నిర్మాణాలను తొలగించి మా వ్యవసాయాలను కాపాడాలని కోరుతున్నారు, మా గ్రామానికి వర్తించే, 111 జీవో చట్టాలను, భూగర్భజలాలకు కోసం తెచ్చిన వాల్టా చట్టాన్ని, రక్షించే విధంగా అధికారులతో పనిచేయించాలని కోరు తున్నారు, లేదంటే మా గ్రామానికి, రైతులకు భవిష్యత్‌లో నీటి కోసం అల్లాడే ముప్పు వస్తుందంటున్నారు,

## సనాతన ధర్మ పరిరక్షణ సమితి ర్యాలీ



కొడంగల్‌లో ర్యాలీ నిర్వహించిన సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు

**కొడంగల్,అక్టోబరు 23ప్రభాతవార్త** సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆద్వర్యంలో బుధవారం భారీ రా ్యలీ నిర్వహించారు.హిందు దేవాలయా లపై దాడులు,విగ్రహాలను ద్వంసం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పట్ట ణంలోని శివాజీచౌక్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణ సమితి అద్యక్షులు కొట్రికె లక్ష్మీనారాయణగుప్త, రవీందర్ నాయక్, కూర వెంకటయ్యలు మాట్లాడారు.హిందు దేవిదేవతల విగ్రహా లను ధ్వంసం చేయడం ద్వారా హిందూ సాంస్రృతిని నాశనం చేయాలనే దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు.హిందూ దేవాలయాలను ద్వంసం చేయ డంతో పాటు దేవతల విగ్రహాలను ద్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని,ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ర్యాలీగా వెళ్లి స్దానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు.అలాగే తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాలు అందించారు.కార్యక్రమంలో సనా తన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**బొంరాస్‌పేట్,అక్టోబరు23,ప్రభాతవార్త :** దుద్యాల్ మండల పరిధిలోని ఈర్లపల్లి,సంట్రకుంటతాండ గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కొడంగల్ కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అం దించడం జరిగిందని కాంగ్రెస్‌పార్టీ నాయకులు రవినాయక్ తెలిపారు. అనంతరం కడా ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందించినట్లు వారు తెలిపా రు. మొగులయ్య,రాహుల్ నాయక్ ఉన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్,ఫీజురియింబర్స్‌మెంట్

# నిధులు విడుదల చేయాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 23, ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురియంబర్స్‌మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పట్టు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో కలెక్టరేట్ ముట్టడి, నిరసనలు, ఆందోళన కార్యక్రమాన్ని ఏఐ ఎస్ఎఫ్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగ పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడు తూ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా విద్యార్థిల జీవితాలు మారటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్షించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ సిఎం డాక్టర్ వైస్ రాజ శేఖర్‌రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురియంబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకరావటం జరిగిందన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ది పొందారని, అదే కాంగ్రెస్ ఈ ప్రభుత్వం పెండింగ్ నిధులు విడుదల చేయకుండ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆయన విమ ర్శించారు. అధికారం చేపట్టి పది నెలలు కావస్తున్నా ఇంత వరకు విద్యారం గంలో ఉన్న సమస్యలను పరిష్కరించటం లేదని, విద్యాశాఖ సిఎం రేవం త్‌రెడ్డి వద్దనే ఉన్నందున వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో స్కాలర్‌షిప్స్,పీజురియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగ బకాయిలు చెల్లించకపోవ టంతో విద్యార్థులు తమ కోర్సులను పూర్తి చేయలేకపోతున్నారన్నారు.




కలెక్టరేట్ ముట్టడిలో విద్యార్థుల నిరసనలు,ఆందోళన వ్యక్తం చేయగా, పాల్గొన్న రాష్ట్రకార్యదర్శి పుట్ట లక్ష్మణ్,పలువురు నేతలు

కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు దృవపత్రాలు ఇవ్వకపోవటంతో పై చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేని పరిస్థితి దాపురించిందని, దీంతో విద్యార్థులకు అన్యాయం జరుగుతుం దన్నారు. ఈ నెల 27వ తేదీలోపు నిధులు విడుదల చేయకపోతే వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని ఆయన ఛాంబర్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్‌తో పాటు జిల్లా నాయకులు కలిసి విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు చిన్న, ఎండి అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు అరవింద్, శశిధర్, మహేశ్, దుర్గారావు, సమీర్, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు భారీ స్పందన

**పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య**



**కొత్తూర్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతుంది. కొత్తూర్ మండలంలోని తీగాపూర్ గ్రామంలో బీజేపీ పార్టీ మండల జనరల్ సెక్యూరిటీ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, బీజేపీ మండల అధ్యక్షులు మంగలి రమేష్ పాల్గొన్నారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ....బీజేపీ సిద్ధాంతాలు, పార్టీ బలోపేతం వంటి అంశాల ను కార్యకర్తలకు వివరించారు. సభ్యత్వ నమోదు ద్వారా పార్టీ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల సహకారంతో బీజేపీ దేశవ్యాప్తంగా మరింత బలపడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛం దంగా ముందుకువచ్చి పార్టీకి సహకరించడం గొప్ప శోచనీయమన్నారు. ఈకార్యక్ర మంలో సభ్యత ప్రముఖ్ బావడ్ల మాణిక్యం, గట్టు శివలింగం, గణేష్, మహేందర్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీను, గోవర్దన్, లక్ష్మణ్, మహేందర్, రవి, సాయికిరణ్, మధు ఉన్నారు.

### వృద్ధురాలి అదృశ్యం.. కేసు నమోదు

**ఘట్‌కేసర్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఓవృద్దురాలి అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగోకి వచ్చింది. తమ తల్లి రెండు నెలలక్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని ఆమె కూతురు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో ఉంటున్న చంద్రమ్మ (65) గత ఆగష్టు 19 నుంచి కనిపించడం లేదని ఆమె కూతురు పద్మ ఫిర్యాదులో పేర్కొంది. పద్మ తన కూతురు డెలివరీ ఉండగా మహబూబాబాద్‌కు వెళ్లినట్లు తెలిపారు. తన తల్లి చంద్రమ్మ కోసం తన భర్త నాగరాజు అంతటా వెతికారని ఆమె ఆచూకి లభిం చకపోవడంతో పోలీ సులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. చంద్రమ్మ మతిస్థిమితం సరిగా లేదని గతంలో కూడా నెలరోజులు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిందని తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



## మాలలంతా సంఘటితం కావాలి

### 27న మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

**నందిగామ, అక్టోబరు 23 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరగకుండా మాలల ఆత్మగౌరవం కోసం అందురూ సంఘటితం కావాలని షాద్‌నగర్ మాల మహానాడు ఐక్యవేదిక నాయకులు భీష్మ రామకృష్ణ డాక్టర్ బుచ్చయ్యలు పిలుపు నిచ్చారు. ఈ నెల 27న హలో మాల ..చలో నాగర్‌కర్నూల్ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం నందిగామ మండల కేంద్రంలో బుధవారం మాలలతా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏకుల వెంకటయ్య ఎం ప్రభయ్య దార సురేష్ ఏకుల జంగయ్య చంద్రయ్య ఏ కృష్ణ తడకల జంగయ్య గణేష్ పూర్ణం శ్రీకాంత్ శ్రీను ప్రవీణ్ నర్సింగ్ కరుణాకర్ సంపత్ బి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలి

### క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి



**తలకొండపల్లి, అక్టోబరు 23 ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ ప్రాథమిక పాఠశాలకు కీర్తిశేషులు వీరబొమ్మ నారాయణ కీర్తిశేషులు వీరబొమ్మ లింగమ్మ జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ వీరబొమ్మ బిక్షపతి సభ్యులు వీరబొమ్మ రామ్మోహన్‌లు సమకూర్చిన రూ.6000 వాటర్ ట్యాంకును స్కూల్ ప్రధానోపాధ్యాయులు మూడవత్ పాండు గారికి అందజేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం పాడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్ పసుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే బాలబాలికలు ఉన్నతమైన లక్ష్యాలపై దృష్టి సారించినప్పుడే ఉన్న శిఖరాలను అందుకుంటారని క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ ఏమిరెడ్డి పాండురంగారెడ్డి లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ కోఆర్డినేటర్ రామ్‌రెడ్డి జిల్లా చైర్మన్లు చంద్రశేఖర్ అంజయ్య ఒంకారం లయన్ సభ్యులు ఏమి రెడ్డి పాండురంగారెడ్డి ఏ శేఖర్‌రెడ్డి పాండురెడ్డి మధుసూదన్‌రెడ్డి పెంటారెడ్డి మోహన్‌రెడ్డి మాజీ ఎంపిటిసి యాదయ్య రామ్మోహన్ హజారైనట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. మరియు సాయిబాబా సాయికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యూష కాలనీలో సమస్యలు పరిష్కరించాలి



చైర్మన్ కొండల్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 23, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రత్యూష కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు బుధవారం చైర్మన్ బి.కొండల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని, విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయాలని, పక్షం రోజులుగా కాలనీకి చెత్తబండి రావడం లేదని కాలనీవాసులు చైర్మన్ దృష్టికి తేగా వాటిని సత్వరమే పరిష్కరిస్తానని చైర్మన్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. చైర్మన్‌ను కలిసిన వారిలో స్థానిక కాలనీవాసులు రవి, సత్యనారాయణ తదితరులున్నారు.

### ఉచ్చిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**మొయినాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** చిల్కూర్ రెవెన్యూలో ఉన్నటువంటి దుర్గాబాయి మహిళ శిశువికాస కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ మహిళలకు ఉచ్చితంగా రెండేళ్ల పాటు ఉండే ఎం.పీ.ఎచ్.డబ్ల్యు, నర్సింగ్ కోర్సులను చదువుకోవడానికి ఉచ్చితంగా ఆస్టల్ మరియు డేస్ కాలర్స్‌కు శిక్షణ ఇస్తున్నట్లు శైలా కుమారి, రంగారెడ్డి జిల్లా మేనేజర్ ఓ ప్రకటనలో తెలిపారు, ఇది కేవలం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెం దిన మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు, ఆసక్తి కలిగిన వారు ట్రెనింగ్ కోర్సుకోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని, ధరఖాస్తు గడువు 25 అక్టోబర్ 2024 వరకు ఉందన్నారు, ఆన్‌లైన్ ధరఖాస్తు కోసం 200 రూపాయల డిమాండ్ డ్రాప్ ( కమిషనర్ ఆఫ్ హెల్త్ ఆండ్ ప్యామిలి వెల్‌ఫేర్ తెలంగాణ, హైద్రాబాద్) పై ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాల్సిన విద్యార్థులు డి.డి ద్వారా రెండు వందల రుసుముతో చెల్లించాలని, ఆ తరువాత వెబ్‌సైట్: ఎచ్‌టిటిపిఎస్:సిఎచ్ఎస్‌డబ్ల్యూ. తెలంగాణ. గౌర్నమెంట్.ఇన్,లో ఆన్‌లైన్ ధరఖాస్తు ద్వారా ధరఖాస్తు సర్టీఫీకెట్‌లను సమర్పించాలన్నారు,

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కాంగ్రెస్ నేతల అభినందనలు

**నందిగామ,అక్టోబరు 23, ప్రభాతవార్త** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు నందిగామ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం తెలంగాణ రాష్ట్రప్రభుత్వరంగా సంస్థల చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా మాజీ ఎంపిపి ప్రియాంక శివశంకర్‌గౌడ్ దంపతులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ కాంగ్రెస్ సీనియర్ నేతులు పసుల బుచ్చయ్య జిల్లెల్ల బాల్‌రెడ్డి తుమ్మల నరసింహులు యాదవ్ పాత్లావత్ శ్రీనునాయక్ సూక్య నాయక్ జినుగుంట్ల నవీన్ గౌడ్ బటావత్ లక్ష్మణ్‌నాయక్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అటవీ భూమిని అక్రమంగా సాగుచేసిన వ్యక్తులపై కేసు నమోదు

**ధారూర్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** అటవీ భూమిని అక్రమంగా చెట్లు తొలగించి సాగుచేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గట్టేపల్లి గ్రామానికి చెందిన పత్తవత్ నరేష్ మల్లేశం రాంపూర్‌గేటు వద్ద డంపింగ్ యార్డు పక్కన సుమారు ఒక ఎకరం వరకు అటవీ భూమి లో చెట్లు తొలగించి సాగు చేశారు. అయితే అప్పట్లో ఉన్న ఓ అటవీ శాఖ అధికారి వీరిద్దరిపై అక్రమంగా అడవిలో ప్రవేశించారని కేసు నమోదు చేయించారు. ఈ నెల 15న అటవీశాఖ అధికారులు చెట్లు నాటుదామని వెళ్లితే వారిపై ఇద్దరు చెట్లను విరగగొట్టి అక్రమంగా వేరుశనగ పంటను వేశారు. అక్రమంగా ప్రవేశించి అటవీ భూమిని సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ రేంజర్‌హేమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### బాధ్యతలు పంచుకోవాలంటున్న హైదరాబాదీలు.. బంబుల్ సర్వే

పండగ పనుల్లో భాగస్వామ్యం నుంచి సమాన తోడ్పాటు అందించడం ముఖ్యమని హైదరాబాదీలు ప్రతి 10 మందిలో 8 మంది కోరుకుంటున్నారని బంబుల్ తాజా సర్వే వెల్లడించింది.ఇది సహకారం తో కూడిన ప్రేమ అనే ఆధునిక ఆలోచనాధోరణికి ప్రతిబింబంగా నిలు స్తోంది. ప్రేమను చాటిచెప్పేందుకు కేవలం బహుమతులు ఆర్భాటాలే కాదు వాటిని దాటి బాధ్యతలు పంచు కోవడం కలిసికట్టుగా పనిచేయడం భారతదేశంలో పం డగ పనులనేవి సంప్రదాయంగా మహిళలు చేతుల మీదు గానే సాగుతాయి.



నియామకపత్రం అందుకుంటున్న మానపాటి ప్రదీప్ కుమార్

## బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ కుమార్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 23) :** తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షాద్‌నగర్‌కు చెందిన మానపాటి ప్రదీప్ కుమార్‌ను నియమిస్తూ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కటికె కృష్ణాజీ, యువత విభాగం షాద్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్ వర్మ, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు వేణు గోపాల్, నందిగామ మండల కన్వీనర్ యాదయ్య, యువత కార్యవర్గ సభ్యులు గుడాల గిరిబాబు, బీసీ నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.

## గున్న భీమయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



గున్న భీమయ్య యాదవ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 23) :** ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన గున్న భీమయ్య యాదవ్ కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు గున్న మల్లేష్ యాదవ్ మృతి పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎలికట్ట గ్రామంలోని గున్న భీమయ్య యాదవ్ ఇంటికి చేరుకొని ఆయనను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లేష్ యాదవ్ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ ఏ జాబితాకి మార్చాలి



బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 23) :** ముదిరాజ్ కులస్థులను బీసీ డీ జాబితా నుండి బీసీ ఏ జాబితాలోకి చేర్చాలని కోరుతూ బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసినట్లు ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అందె బాబయ్య తెలిపారు. బుధవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చెప్పారి శంకర్ ముదిరాజ్ పిలుపు మేరకు, రాష్ట్ర మహాసభ ప్రధాన కార్యదర్శి శివయ్య, సంతోష్ కుమార్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయానికి చేరుకొని బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ జాబితాలో చేర్చాలని కోరారు. ముదిరాజ్ జనాభాలో కొంత మంది మత్స్య వృత్తి, తోటల పెంపకంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, మిగతా ముదిరాజ్‌లు ఇతర వృత్తులపై ఆధారపడి పేదరికంలో దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ కులస్తులను కావలి, బంటు, కోలి, ముత్తరాసి, తెలుగోళ్ల అని రకరకాల పేర్లతో పిలుస్తారని, బీసీ కమిషన్ సర్వేకు వచ్చిన సమయంలో ముదిరాజ్ అని చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు బి.కె. మహేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కుమార్, వెంకట్, ఈటెల భద్రన్న, పద్మ, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలకు కేటాయించిన భూమిని పరిశీలించిన విద్యాధికారి



వివరాలు అడిగి తెలుసుకుంటున్న మండల విద్యాధికారి

**బొంరాస్‌పేట్,అక్టోబరు23,ప్రభాతవార్త ః** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగడిమైలారం పాఠశాలకు గ్రామంలో 5 ఎకరాల భూమిని పాఠశాల నూతన భవనాల నిర్మాణం కోసం కేటాయించడం జరిగిందని బుధవారం మండల విద్యాధికారి హరిలాల్ భూమిని పరిశీలించారు.గ్రామప్రజలతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.అనంతరం చౌదర్‌పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్‌గౌడ్‌తో కలిసి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మూడుమామిళ్ళ తాండ పాఠశాలను సందర్శించి తాండవాసులతో తమపిల్లలను ఇతర పాఠశాలలకు పంపించకుండా తాండలోనే చదివించే విధంగా చూడాలని ఎంఈఓ తాండవాసులను కోరడం జరిగిందని సిఆర్‌పి సోమ్లనాయక్ తెలిపారు.గత జూన్ నెల నుండి పాఠశాలకు పిల్లలు రాకపోవడంతో ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయున్ని ఇతర పాఠశాలకు పంపించడం జరిగిందని అందుచేత తాండవాసులు ప్రత్యేకంగా చోరవతీసుకోని ఇక్కడే పిల్లలను చదివించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**కేశంపేట, అక్టోబరు23,ప్రభాతవార్త ః** మండల పరిధిలోని సంగెం గ్రామంలో బుధవారం జిమ్స్ హోమియోపతి మెడకల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు సంగెం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు బాలింతలకు మరియు చిన్నపిల్లల్లో వచ్చే ఎముకలకు సంబంధించిన వ్యాధులు వాటి లక్షణాలు త్వరితగతిన గురి చేందుకు అనువైన పరీక్షలు నిర్వహించామని చిన్న పిల్లలకు ఎముకలు కీళ్ల వ్యాధులు ముఖ్యంగా కాల్షియం లోపంవల్ల వస్తున్నాయని వాటి నివారణకు తీసుకోవలసిన తగు జాగ్రత్తలను మెడికల్ క్యాంపు సిబ్బంది వవరించారు. అంగన్‌వాడీ ఐసిడిఎస్ శమంత ముచ్చింతల జిమ్స్ హోమియోపతి ఆసుపత్రి మెడికల్ కాలేజి సిబ్బంది చిన్నారులు బాలింతలు పాల్గొన్నారు.



# ఉద్యోగులు ఫోన్లు ఎత్తకుండా అవమానించడం తగదు

### టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, బక్కని నర్సింహులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 23) :** అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నుండి ప్రజలకు జవాబు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా అవమానపర్చినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నియావళిని ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. బుధవారం ఫిర్యాదు ప్రతిని స్థానిక మీడియాకు విడుదల చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గం సముద్ర మట్టానికి ఎత్తైన ప్రదేశంలో ఉన్నదని, ప్రజలు సాగునీరు, తాగునీరు కోసం కేవలం వర్షాలపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రస్తుతం చెరువులు, కుంటలు, పాటు కాల్వలు కబ్జాలకు గురవుతుండగా నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖలు మౌనం వహిస్తున్నాయని ఫిర్యాదులో ఆరోపించారు. ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ కానుగుల కుంట పరిధిలో నరసింహ్మా మూర్తి అనే వ్యక్తి కల్వర్టుకు అడ్డంగా గోడ నిర్మించగా రోడ్డు భవనాల శాఖ, నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖలు కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్టు వాస్తవాలకు వ్యతిరేఖంగా ఇచ్చి సదరు నరసింహ్మా మూర్తికి అనుకూలంగా వరదనీటిని ఆర్‌అండ్‌బీ స్థలం నుండి కాలువ తీసి నీటిని విడుదల చేశారని పేర్కొన్నారు. నేటికీ అక్రమ నిర్మాణాలు యధాతథంగా ఉండగా అధికారులు స్పందించడం లేదని, అదేవిధంగా ఎలికట్ట గ్రామ శివారులో లాడోని చెరువు నుండి వర్షాకాలంలో వాగు ప్రవహిస్తుందని, వాగు ద్వారా వచ్చే వరదనీరు ఫరూఖ్‌నగర్ శివారులోని బొబ్బిలి చెరువు, అప్పారెడ్డిగూడ, నందిగామ గ్రామాల నుండి నర్సప్పగూడ చెరువు గుండా హిమాయత్‌సాగర్‌కు చేరుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ, నీటి పారుదల శాఖల అనుమతులు లేకుండా బఫర్ జోన్‌లో స్తంభాలతో లైన్ పాతగా వర్షాకాలంలో సదరు లైన్ కొట్టుకుపోయిందని, అక్టోబర్ 7న విద్యుత్ శాఖ వారు తిరిగి లైన్ పాతుతుండగా స్థానిక రైతుల ఫిర్యాదుతో తానే అక్కడికి వెళ్లి వాగు పరిధిలో స్తంభాలు పాతకుండా ఇరిగేషన్ శాఖను సంప్రదించి పని ప్రారంభించండి అనగా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్యాంసుందర్ రెడ్డి తాత్కాలికంగా పనులు నిలిపివేసి మళ్లీ రాత్రివేళలో స్తంభాలు పాతి లైను వేశారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి లేఖలో పేర్కొన్నారు. కారణం తెలుసుకోవడానికి ప్రయత్నించగా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్, ఏడీ, ఏఈలు ఫోన్లు ఎత్తడం లేదని, పై అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నుండి ప్రజలకు జవాబు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా అవమానించినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నియమావళిని ఉల్లంగిస్తున్న వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బక్కని ప్రభుత్వానికి లేఖ రాశారు. అధికారులపై చర్యలు తీసుకోకపోతే సదరు అధికారులపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని బక్కని హెచ్చరించారు.



రూబిక్స్ క్యూబ్ పోటీల్లో గెలుపొందిన చైత్ర

## స్పీడ్ క్యుబింగ్‌లో క్యాంస పథకం అందుకున్న చైత్ర

**తాండూరు టౌన్ అక్టోబరు23,ప్రభాతవార్త :** హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఎస్ఎఫ్ఎ సంస్థ నిర్వహించిన రూమిక్స్ క్యూబ్ రాష్ట్ర ఛాంపియన్ షిప్‌లో తాండూరు విద్యార్థిని కందుకూరి చైత్ర పాల్గొని మూడవ స్థానాన్ని సాధించింది.తాండూరు పట్టణంలోని శ్రీ నేతాజి గురుదేవ్ గురుకుల్ పాఠశాలలో బిసి నేత కందుకూరి రాజ్ కుమార్ వాణిల కుమార్తె చైత్ర 8వ తరగతి చదువుతుంది.ఈ ఏడాది గచ్చిబౌలి స్టేడియంలో చాంపియన్ షిప్ 24 పేరుతో 6వ వార్షికోత్సవంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తుంది.అందులో భాగంగా రూబిక్స్ క్యూబ్ పోటీల్లో అండర్14 బాలికల విభాగంలో చైత్ర పాల్గొని కేవలం 41 సెకండ్లలో పూర్తి చేసి కాంస్య పథకాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా తాండూరుకు చెందిన ప్రముఖులతో పాటు నేతాజి గురుదేవ్ గురుకుల్ యాజమాన్యం అభినందించారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**యాలాల అక్టోబరు23,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో బస్ షెల్టర్ శంకుస్థాన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...కర్ణాటక సరిహద్దు ప్రాంతం అయిన బషీరాబాద్ మండలంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎన్నికల సమయంలో మైల్వార్ గ్రామానికి బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం యాలాల్ మండలం హాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌తో పాటు సుమారు 100మంది బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కద్మూరు బస్టాండ్‌వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు



హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న సుధాకర్‌రెడ్డి తదితరులు

**పూడూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త :** హైమాస్ట్ లైట్లు ఏర్పాటుతో గ్రామంలోని బస్టాండ్‌వద్ద చీకటి సమస్యలు తొలగి పోయాయాని పలువురు గ్రామస్తులు తెలిపారు.రూ.లక్షా 50వేల ఎస్‌జిఎఫ్ నిధులతో మంజూరీ అయిన హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు బుధవారం పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామ బస్టాండ్ ఆవరణలో భూమిపూజ చేసి స్తంభ నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోనే ప్రధాన చౌరస్తాగా భావించే బస్టాండ్‌వద్ద ఈ లైట్లను ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు.ఇందుకు సహకరించిన పరిగి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జె సుధాకర్‌రెడ్డి,సుక్కయ్య,గ్రామస్తులు శంకరయ్య,కిష్టయ్య, విఠలయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది పనితీరు భేష్

**కేశంపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలో బుధవారం 108 అంబులెన్స్ సిబ్బంది పనితీరును జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయంలో చికిత్సకు వచ్చిన పెషెంట్లకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ అందించాలని 108 సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అన్ని రకాల పరికరాలు కండిషన్‌లో ఉన్నాయని మీ పనితీరు బాగుందని 108 బృందాన్ని అభినంధించారు. ఎప్పటికీ ఇదే విధంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ రాజాబాబు ఈఎం టి రామచంద్రయ్య పైలెట్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.





## పరిగిలో బిజెప సభ్యత్వ నమోదు

**పరిగి అక్టోబరు23,ప్రభాతవార్త :** పరిగి పట్టణ కేంద్రంలో కొడంగల్ చౌరస్తా వద్ద పరిగి బిజెవైఎం ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి,బిజెవైఎం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయి చరణ్ రెడ్డి,బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జీ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొని యువతి యువకులను బిజెపిలో సభ్యత్వ నమోదు చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య,విజయ్ భాస్కర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి,రాము యాదవ్,బిజెపి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డి,పరిగి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బిజెవైఎం జిల్లా ఆఫీస్ సెక్రటరీ వెంకట్,బిజెవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్,పరిగి టౌన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,బిజెవైఎం పరిగి అసెంబ్లీ కో కన్వీనర్ మనోహర్ గౌడ్,ఓబిసి మోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్,బిజెవైఎం పరిగి మండల అధ్యక్షుడు రవి కుమార్,బిజెవైఎం పరిగి పట్టణ అధ్యక్షుడు సాయిచరణ్ గుప్తా,బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు సౌందర్య,జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్,కన్నెల రాజు,ఓబిసి మోర్చా టౌన్ జనరల్ సెక్రెటరీ సాయి మహరాజ్,బిజెపి పరిగి టౌన్ కోశాధికారి జై శ్రీరామ్,బిజెపి యువ నాయకులు నరసింహ,అజయ్,అనిల్ కుమార్, శంకర్,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

### నేడు చౌడాపూర్‌లో ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ పర్యటన

**చౌడాపూర్ అక్టోబరు23,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్,మందిపాల్ గ్రామాలలో నేడు గురువారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పర్యటించనున్నారు.సర్వే నెంబరు 49,208 గల అసైన్మెంట్ భూములను పరిశీలించనున్నారని అసైన్మెంట్ భూముల రైతుల సమస్యలను పరిష్కరించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.వివిధ శాఖల ఉన్న తాధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో ధర్నా



**పరిగి అక్టోబరు23,ప్రభాతవార్త :** పరిగి పట్టణ కేంద్రంలో ఎబివిపి పరిగి ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న 7800 కోట్ల స్కాలర్షిప్ ,ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థిని, విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి గణేష్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కళాశాలలకు ఫీజు రియింబర్స్‌మెంట్ ,స్కాలర్షిప్‌లు దాదాపు 7800 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం పేద విద్యార్థులకు న్యాయం చేయకుండా,పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందన్నారు.పెద విద్యార్థులకు బడుగు బలహీన విద్యార్థులకు ఆర్థికంగా భరోసా కల్పించట్లేదని గత ప్రభుత్వ నిర్లక్ష్య దోరణితో విద్యార్థులు విద్యకు దూరమయ్యారని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించట్లేదని కనీసం విద్యా శాఖకు మంత్రిని కూడా కేటాయించలేదని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు విడుదల చేయకపోతే సెక్రెటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. నగర కార్యదర్శి గణేష్,ప్రేమ్ కుమార్,రఘు,ఇమ్రాన్, ధన రాజ్, శివ, ప్రవీణ్, మల్లేష్, తరుణ్,ఏబివిపి కార్యకర్తలు,విద్యార్థులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోడీ చేస్తున్న అభివృద్ధిని చేసే బిజెపిలో చేరిక



నాగారంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రారెడ్డి

**కీసర,అక్టోబరు23,ప్రభాతవార్త:** కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసే బిజెపిలో చేరుతున్నారని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం నినాదంతో మోడీ పని చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులే బిజెపిలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి,రామక్కపేట రవీందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు నక్క కిషోర్‌గౌడ్,సూర్యశేఖర్‌రెడ్డి,జూపల్లి నరేష్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు,సురేందర్‌రెడ్డి,రమేష్,నరేందర్‌రెడ్డి,జ్యోతి శైలజ,భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాలో ప్రమాణాలు పాటించాలి : ఈఈ

**నవాబుపేట అక్టోబరు 23, ప్రభాతవార్త:** నాలుగురోజులుగా మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వాటర్ మెన్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది.శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధృవీకరణ పత్రాలు అంధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యంచినీటి సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను పూర్తి స్థాయిలో వినియోగించి రక్షిత మంచి నీటిని అంధించాలని ఆయన సూచించారు. అదేవిధంగా మిషన్ భగీరథ నీటిలో ఉన్న ప్రామాణాలను పజలకు వివరించాని సూచించారు. ముఖ్యంగా లీకేజీలు, ట్యాంకుల పరిశుభ్రత, సమయపాలనతో సరఫరా విషయాలను విధిగా పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈఈలు రత్నప్రసాద్, సువర్చల, ఏఈఈలు సాయినాథ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకు వాహనంలో విద్యార్థుల ఇక్కట్లు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 23,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఓ ప్రైవేలు పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుంది. మండల కేంద్రం నుంచి ఆయా గ్రామాలకు విద్యార్థులను చేరవేసేందుకు చిన్న వాహనాలను ఏర్పాటు చేయడం వల్లన విద్యార్థులు ఇరుకుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై సంబందిత అధికారులు స్పందించి విద్యార్థుల ఇబ్బందులు పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మండల వాసులు కోరుతున్నారు.

## ప్రభుత్వ లక్షాలను ఛేదించాలి : ఏపిడి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిడి చరణ్‌గౌతమ్

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 23,(ప్రభాతవార్త):** గ్రామాల్లో పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లలకు ప్రభుత్వం నుంచి ఇచ్చిన లక్షాలను తప్పనిసరిగా చేదించాలని ఉపాధి హామీ ఏపిడి చరణ్ గౌతమ్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ ద్వార చేపడుతున్న ప్రతి పనిలో పంచాయితీ కార్యదర్శులు బాగస్వాములు కావాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రణాళిక తయారులో గ్రామస్తుల నుంచి ధరఖాస్తులు చేకరించి పనుల జాబిత తయారు చేయాలని అన్నారు. నరనరీలలో గల మొక్కలను వచ్చే సంవత్సరంకు మార్చలని తెలిపారు. వచ్చే సంవత్సరం ప్రతి గ్రామంలో 10వేల మొక్కలు పెంచే విదంగ ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు లక్ష్మారెడ్డి, దేవోజి, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాణం



ఉపాధ్యాయులకు సన్మాణం చేస్తున్న గ్రామస్తులు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 23,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మాజి సర్పంచ్ బాబురావు సన్మాణం చారు. బుదవారం గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయులు పతాంజలి, జ్యోతికుమారిలకు శాలువాలు, పూలమాళలతో సన్మాణిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో రజిత, లక్ష్మీ, శ్రీదేవి, సంధ్య, నవీన్‌పటేల్, బాలరాజు, ప్రకాష్, వెంకటేష్, శివ, సాయి రామ్, సంతోష, శివలీల, మమత, అరుణ. బీమమ్మ, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపు లీకేజీ వృథాపోతున్న నీరు

### పట్టించుకోని అధికారులు



పైపులైన్ పలిగి వృథాగా పోతున్న భగీరథ నీరు

**కొందుర్గు, అక్టోంబర్ 23, (ప్రభాతవార్త) :** మిషన్ భగీరథ పైపు పగిలిల నెల రోజులుగా నీరు వృథా పోతున్నా పట్టించుకునే అధికారులు కరవయ్యారని మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కొందుర్గు నుంచి వెంకిర్యాల లక్ష్మీదేవిపల్లి గ్రామాలతో పాటు తండాలకు సరఫరా అయ్యే మిషన్ భగీరథ పైపులైన్ తంగళ్లపల్లి వాగులో నెలరోజుల క్రితం పగిలిపోయిందని, అప్పటి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి వెళ్లుతుందని గ్రామస్తులు తెలిపారు. దాంతో తమ గ్రామాలకు నీటి సరఫరా సామర్థ్యం తగ్గిపోయిందని, వివరించారు. నీటి ఎద్దడిని ఎదుర్కోంటున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఎన్నిమార్లు ఫోన్ చేసిన లాభం లేదు... : మాజీ ఎంపీటీసీ**

తంగళ్లపల్లి వాగులో మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోవడంతో తమ గ్రామాలకు నీరు సరఫరా సామర్థ్యం తగ్గిపోయి ప్రజలు నీటి ఎద్దడి ఎదుర్కోంటున్నారని సంబంధిత సిబ్బందికి ఎన్నిమార్లు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన రేపు వస్తామని చెప్పి రావడం లేదని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ చిలుకూరి మాసయ్యగౌడ్ ఆరోపించారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పగిలిపోయిన పైపును మార్చి తమకు నీటి సరఫరా సక్రమంగా అయ్యేటట్లు చూడాలని సంబంధిత గ్రామాలు, తండాల ప్రజలు కోరుతున్నారు.

**రూ.10 నాణేల అంగీకరించడంపై ప్రజా చైతన్య ప్రచారం**

భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, తెలంగాణలోని 33 జిల్లాలో విస్తరించిన తన 430 శాఖలు మరియు 542 బిసిల ద్వారా రూ.10 నాణేల స్వీకరణపై రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పబ్లిక్ అవేర్‌నెస్ కార్యంపెయిన్ నిర్వహించింది. రూ.10నాణేల చట్టపరమైన చెట్లుబాటుకు సబంధించి ఉన్న అపోహలను తగ్గిండం రూ.10 నాణేలపై ఎక్కువ నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడే ఉద్దేశంతో పబ్లిక్ అవేర్‌సెన్ క్యాపెయిన్ నిర్వహించారు.



## ఆర్థిక అక్షరాస్యత,విజిలెన్స్‌అవేర్‌నెస్ అవగాహన

**కొడంగల్, అక్టోబర్ 23ప్రభాతవార్త** మండలంలోని చిట్లపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత-విజిలెన్స్ అవేర్‌నెస్ అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో కొడంగల్ ఏపీజీవీబీ కొడంగల్ శాఖ వారి అద్వర్యంలో అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వికారాబాద్ జిల్లా నాబార్డ్ డీపీఎ ఒఅఖిల్,ఏపీజీవీబీ రీజినల్ ఎస్ఎం అపరేషన్ రంగాస్వామిలు హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బ్యాంకులు అందించే వివిధ రకాల సేవలు,సౌకర్యాలపై ప్రజలకు వివరించారు. సామాజిక భద్రత పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమాయోజన,సురక్ష భీమాయోజన సంవత్సరానికి రూ.100 చేసుకుంటే ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.20లక్షల వరకు భీమా సౌకర్యం ఉంటుందన్నారు. అలాగే ప్రతి ఖాతాదారుడు బ్యాంకులో పొదుపు,డిపాజిట్‌లు పెట్టుకోవాలన్నారు. బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లిస్తు బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. సకాలంలో రుణాలు చెల్లించడం ద్వారా పొందే లాభాలపై వివరించారు. మోసపూరిత ఫోన్‌కాల్స్ వస్తే నమ్మరాదని,మోసపూరిత కాల్స్ బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే డయల్ 1930కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈలాగే ఎవ్వరికి ఎలాంటి లంచాలు చెల్లించరాదని,పిఐడిపిఐ చట్టం ప్రకారం లంచం ఇవ్వడం తీసుకోవడం చట్టరీత్యా నేరం వివరాలు తెలిసిన వెంటనే పిఐడిపిఐ కింద సెంట్రల్ విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుత పౌరుడిగా మెలగాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్ కౌన్సిల్ బి.సురేష్‌రెడ్డి,బ్రాంచి మేనేజర్ డి.కిరణ్‌కుమార్,ఫీల్డ్ అఫీసర్ బాలాజీనాయక్,బ్యాంకు మిత్ర సునంద,మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం నుంచి కొడంగల్‌కు బస్సులు ఏర్పాటు చేయాలి

### ఎస్ఎఫ్ఐ ప్రసిడెంట్ రాజుకుమార్‌గౌడ్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**కొడంగల్, అక్టోబర్ 23ప్రభాతవార్త**

మండల పరిధిలోని రుద్రారం గ్రామం నుంచి కొడంగల్‌కు బస్సులను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ ప్రసిడెంట్ రాజుకుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రుద్రారం,టేకుల్‌కోడ్,అన్నారం,అంగడిరైచూర్,లక్ష్మీపల్లి,సంగాయపల్లి తదితర గ్రామాల నుంచి పాఠశాలలు,కళాశాలకు విద్యార్దులు చదువుకోవడానికి ప్రతినిత్యం కొడంగల్‌కు రావడం జరుగుతుంది. విద్యార్దుల సంఖ్యకు అనుగుణంగా సరిపోయే విధంగా బస్సులు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు గురవుతుండడంతో పాటు పాఠశాలలు,కళాశాలలకు సరైన సమయంలో వెళ్ళలేక విద్యార్దుల విద్యాభివృద్ధికి తీవ్ర అటంకం ఏర్పడుతుందని ఆవేన వ్యక్తం చేశారు. ఇదేవిషయమై పలుమార్లు డిపో మేనేజర్‌లకు విన్నవించినా విద్యార్దులకు అనుగుణంగా బస్సులు రావడం లేదన్నారు. ఇప్పటికైనా డిపో అధికారుల స్పందించి రుద్రారం నుంచి పాఠశాల సమయాల్లో కొడంగల్‌కు బస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా ఉపాద్యక్షులు అనిల్,డివిజన్ నాయకులు అనిల్,నరేష్, నగేష్,స్రవంతి, గోపాల్, పావని, స్పందన, అశ్విని, శేఖర్, చాంద్‌పాషా ,నందకిషోర్ తదితరులున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎంపీడీఓ లను ఆదేశించారు. బుధవారము జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నుంచి ఎంపీడీఓ- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీడీఓ -వైద్యాధికారులను ఉద్దేశించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు కావలసిన మౌలిక వసతులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ గురించి అనేక సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో స్లాబ్ పై నీరు నిలవడం, స్లాబ్ నుండి నీరు లీక్ కావడం, పగుళ్లు మరియు ఇతర సివిల్ ప నులు ఏవైనా చేయించాల్సిన అవసరం ఉంటే నీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థలో సమస్యలు ఉన్నట్లయితే వాటి రిపేరు కొరకు వెంటనే ప్రతిపాధనలు పంపించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు కావలసిన కనీస సౌకర్యాలైన వీల్ చైర్స్, పేషంట్ వెయిటింగ్ ఏరియాలో కుర్చీలు ఇతర ఫర్నిచర్ అవసరం ఉన్నట్లయితే తెలియచేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ఎలక్ట్రికల్ రిపేర్స్ ఉంటే చేయించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు హాలొజన్ లైట్లు డీఆర్‌డీఓ కార్యాలయం నుండి తీసుకోవాలని సూచించారు. ఇతర ఏ విధమైన సివిల్ వర్క్స్, కార్పెంటర్ వర్క్స్ ఉన్నట్లయితే అన్ని పనులకు సంబంధించిన ఎస్టిమేషన్లను ఎంపీడీవోలకు, కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. ఈ జూమ్ మీటింగ్ లో అడిషనల్ కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ శశాంకకు వినతి పత్రం అందజేసిన రైతులు

## హై టెన్షన్ విద్యుత్ లైన్ మార్చాలని కలెక్టర్‌కు వినతి

**కడ్తాల్,అక్టోబరు 23 ప్రభాతవార్త :** పట్టణ శివారులో బీదర్ పవర్ గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ కంపెనీ అథారిటీతో బళ్లారి నుండి వయా మహేశ్వరం నియోజకవర్గంలో మీరాఖాన్ పేట వరకు 765 కెవి హై టెన్షన్ పోల్స్ వేయడం కోసం సర్వే అలైన్మెంట్ చేయడం జరిగింది. కడ్తాల్ మండల , పట్టణ కేంద్రంలో 66 సర్వే నంబర్లలో దాదాపు 150 రైతుల పొలాల మీదుగా ఈ ఒక లైన్ మార్కింగ్ వేయడం జరిగిందని ఆ పనులను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ ఆయా పొలాల రైతులు బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు వినతి పత్రం అందజేశారు. ఒక్కొక్కరికి పట్టణ సమీపంలో 1 నుండి 2 ఎకరాల మాత్రమే ఉన్నాయని కొన్ని సంవత్సరాల నుంచి తాతల కాలం నుంచి పొలం సాగుచేస్తూ బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నామని తమకు న్యాయం చేయాలని రైతులు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, రైతులు బిచ్చనాయక్, చేగూరి వెంకటేష్, రామకృష్ణ, యాదయ్యగౌడ్, రాములు, మల్లేష్‌గౌడ్, రాజేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్

**కడ్తాల్,అక్టోబరు 23 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన అంగోతు చందు అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ వెంటనే చందు ఇంటికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చందు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి చందు కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, గ్రామ కమిటి అధ్యక్షుడు పాండునాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనునాయక్, మాజీ వార్డు సభ్యులు శ్రీనునాయక్, భీమన్ నాయక్, నాయకులు గోపయ్య, కిషన్‌నాయక్, మోతిలాల్, సక్రు, పాండునాయక్, శంకర్‌నాయక్, రాజు, హరియా నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**కోట్‌పల్లి,అక్టోబరు 23 ప్రభాతవార్త;** ఓ వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం నాడు చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి మద్దుల్‌తాండకు చెందిన నేనావత్ చాప్లానాయక్ తండ్రి సంగ్యానాయక్ వయస్సు(60) సంవత్సరాలు ఈనెల 17న తన ఎడ్లను తీసుకొని వ్యవసాయం పోల్లాని వెళ్ళి పక్కన ఉన్నా వారికి నా కూతురు దగ్గరకు కంకణాలపల్లితండాకు వెళ్ళుతానని చెప్పి అదృశ్యం అయ్యాడని ఎక్కడ వెతికిన అచూకి దొరకలేదు. దీంతో కుమారుడు రవి పోలీసుకు పిర్యాదు చేశాడు కూమారుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్రవంతి పేర్కొన్నారు,

## రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడికి నిరవధిక నిరసన కార్యక్రమాలు షురూ..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవటంతో, ప్రభుత్వంపై వత్తిడికి ఉద్యమ కార్యచరణ నిరవధిక నిరసన కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు, జిల్లా ఉద్యోగుల జెఎసి చైర్మన్ బి.రవిప్రకాశ్ స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాలకు మేడ్చల్ జిల్లా నుంచి పూర్తి మద్దతును ఆయన ప్రకటించారు. బుధవారం తెలంగాణ ఉద్యోగుల సర్వ సభ్య కార్యచరణ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నట్లు బి.రవిప్రకాశ్ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మ్రరి జగదీశ్వర్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో తమ సుధీర్ఘకాలికంగ ఉన్న డిమాండ్లపై చర్చలు జరిపేందుకు ఇచ్చిన అల్టిమేటంకు ఎలాంటి ప్రతిస్పందన లేకపోవటంతో నిరవధిక నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చినందున మేడ్చల్ జిల్లా నుంచి పూర్తి మద్దతును ప్రకటించి కార్యచరణను జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్ తెలియజేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించటం, ప్లేకార్డులు ప్రదర్శించటం, బైక్ ర్యాలీలు నిర్వహించటం, జిల్లా స్థాయిలో నిరసనలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకరావటానికి నిరసన కార్యక్రమాలను ఆయన వివరించారు. ప్రధాన డిమాండ్లుగా ఉన్న వాటిని ఆయన వివరించారు. 51శాతం పిఆర్‌సి మంజూరు చేయటం, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఐదు డియర్‌నెస్ అలవెన్స్(డిఎ) బకాయిలు విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక ఉద్యోగులంతా అన్ని కేడర్ వాళ్ల ఏకతాటిపైకి వచ్చి నిరసనల కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ నెల 30వ తేదీలోపు జిల్లా కమిటీల ఏర్పాటు, 28న సిఎంకు, సిఎస్‌కు వినతిపత్రాలు, నవంబరు 2న కలెక్టరేట్‌కు భారీ ర్యాలీ, నవంబరు 4,5 జిల్లాల్లో ర్యాలీలు, ప్రజాప్రతినిధులకు స్మరణ వినతిపత్రాల సమర్పణ, వచ్చే ఏడాది 2025జనవరి 30వ తేదీ వరకు నిరసనల కార్యక్రమాలు ఉంటాయని ఉద్యోగులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా చైర్మన్ బి.రవిప్రకాశ్ కోరారు.

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి : సీఐ శ్రీధర్‌రెడ్డి

**కొడంగల్,అక్టోబర్ 23ప్రభాతవార్త**



సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తం ఉండాలని సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఎస్సై సత్యనారాయణ తో కలిసి సైబర్ నేరాలపై వివరించారు. గత జూన్‌నెల 19న మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఫర్హీం బేగం సైబర్ నేరానికి బారిన పడి అమె ఖాతాలోంచి రూ.90వేలు ఇతరుల బ్యాంకు అకౌంట్‌కు వెళ్ళడం జరిగిందన్నారు. ఇదే విషయమై అమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో డయల్ 1930కి ఫిర్యాదు చేయించి అట్టి డబ్బులు ఓట్డ్ అయ్యేలా చేయించడం జరిగిందని సీఐ తెలిపారు. అనంతరం సైబర్ నేరానికి పాల్పడిన నెలలోపే కోర్టు ప్రాసెస్ చేసి మెజిస్ట్రేట్ ఆదేశానుసారం బుధవారం బాధితురాలికి రూ.90వేలు రిఫండ్ అయ్యేలా చేయడం జరిగిందన్నారు. ఏవరైనా సైబర్ నేరాలకు పాల్పడినచో సాధ్యమైనంత త్వరగా 12 గంటల్లోపు 1930 ద్వారా సైబర్ ఫిర్యాదుతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి అతి త్వరగా కోర్టు ప్రాసెస్ జరిగి నా ్యయమూర్తి ఆదేశానుసారం బాధితులకు వెంబడే రిఫండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ నేరగాళ్ళతో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఫోను ఇతరులకు ఇచ్చి మాట్లాడడం,తమ ఏటిఎం రహస్య పిన్ నెంబర్స్ ఓటీపి నంబర్స్ ఇతరులకు ఇవ్వరాదని,అలాగే కేవైసీ రుణమాఫీ చేయాలి మీ అడ్రస్,అకౌంట్ నెంబర్ ఇవ్వగలరని సైబర్ నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతారని,అలాంటి వారితో అతి జాగ్రత్తగా ఉండి ఎలాంటి వివరాలు ఇవ్వరాదని ప్రజలకు సీఐ సూచించారు.



ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## కమ్యూనిటీ భవనానికి రూ. 5లక్షలు మంజూరు

**ఆమనగల్లు, అక్టోబర్23, ప్రభాతవార్త:** ఆమనగల్లు బీసీ కమ్యూనిటీ(పూసలి) భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుండి నిధులు కేటాయించారు. హైదరబాద్ నగరంలో ఎమ్మెల్యే నివాసంలో పూసలి సంఘం సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆమనగల్లు పట్టణంలోని గుర్రంగుట్ట కాలనీలో ఉన్న నిధుల కొరతతో అసంపూర్తిగా ఆగిపోయిన బీసీ కమ్యూనిటీ భవనం గురించి ఎమ్మెల్యేకు వివరించి మిగులు పనులు చేపట్టేందుకు చొరవ చూపాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ నిధుల నుండి రూ. 5లక్షలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పూసలి సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కసిరెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పసుపులేటి సత్యం, నర్సింహ్మా, నూతనగంటి వెంకటేష్, మోహన్, నరేందర్, మహేశ్ తోపాటు వస్పుల జంగయ్య, ఎగిరిశెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డలో ఎంపీడీఓ పర్యటన



మేడిగడ్డ గ్రామంలో మంచినీటి ట్యాంకును పరిశీలిస్తున్న ఎంపీడీఓ కుసుమ మాధురి

**ఆమనగల్లు, అక్టోబర్23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మేడిగడ్డలో స్థానిక ఎంపీడీఓ మాధురి కుసుమ బుధవారం పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న పనులు, పంచాయతీ నిర్వహణ తీరును పరిశీలించారు. పాఠశాలను సందర్శించి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్న భరోసా ప్రజలకు మరింతగా చేరువ చేయాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. మంచినీటి ట్యాంకు, నర్సరీ మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. నర్సరీలు ఇతర పిచ్చి మొక్కలు ఉండడాన్ని గుర్తించి వాటిని తొలగించి మొక్కల పెంపకం,సంరక్షణ తీరును పగడ్బంధీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ వీధుల గుండా పర్యటించి పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రత చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలన్నారు. మంచినీటి ట్యాంకును సకాలంలో శుభ్రం చేసి బ్లీచింగ్ పౌండర్‌తో శుద్ధి చేయాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించకుండా అంకితభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ వెంకటయ్య, మిషన్ భగీరథ ఏఈ వాగ్దేవి, గ్రామస్థులు విజయ్‌రాథోడ్, రవిందర్ తదితరులు ఉన్నారు.

## ఎఇఓల సమస్యలు పరిష్కరించుకునే వరకు ఐక్యతతో పోరాడాలని నిర్ణయం



తూంకుంటలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో జరిగిన రాష్ట్ర ఎఇఓల సమావేశం దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 23, ప్రభాతవార్త**

రాష్ట్రంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారుల (ఎఇఓల) సమస్యలు పరిష్కరించుకునే వరకు ఐక్యతతో ఉండి శాంతియుతంగ పోరాడాలని ఎఇఓల అడ్‌హక్ కమిటీ సమావేశంలో ఎఇఓలు నిర్ణయించారు. బుధవారం సాయంత్రం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో ఎఇఓలు అత్యవసరంగ సమావేశమయ్యారు. అయితే నగరంలో బుధవారం ఉదయం వ్యవసాయశాఖ డైరక్టరేట్ కార్యాలయంలో ఎఇఓల సస్పెన్షన్స్ విషయంపై వ్యవసాయ ఉన్నతాధికారులు డైరక్టర్ కమిషనర్‌లతో ఎఇఓల అడ్‌హక్ కమిటీకి చెందిన పది మందితో చర్చలు జరిగినట్లు, ఈ చర్చల్లో పలు విషయాలపై చర్చించటం జరిగిందని, డిజిటల్ పంట సర్వే, ఎఇఓల సస్పెన్షన్స్ విషయంపై చర్చలు జరిగినట్లు పలువురు ఎఇఓలు పేర్కొనటం జరిగింది. అయితే బుధవారం సాయంత్రం వరకు ఎఇఓలపై సస్పెన్షన్స్ ఎత్తివేస్తామని వ్యవసాయ ఉన్నతాధికారులు చర్చల్లో తెలిపారని, అయితే సాయంత్రం వరకు నగరంలో వందలాది మంది ఎఇఓలు ఉండలేని పరిస్థితి ఉన్నందున నగరానికి సమీపంలో ఉన్న తూంకుంటకు విచ్చేసి మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌కు భారీ సంఖ్యలో వందలాదిగ ఎఇఓలు చేరుకుని సమావేశమైయ్యారు. సుమారు 167మంది ఎఇఓలపై సస్పెన్షన్స్ విధించినట్లు సమాచారం ఉందని, అయితే వీరిలో 60మంది ఎఇఓలకు సర్కులర్స్ జారీ అయినట్లు మంగళవారం రోజున సమాచారం అందటంతో ఇక ఎఇఓలు సమ్మెకు వెళ్ల వచ్చన్న సమాచారంతో బుధవారం ఉదయం నగరంలోని వ్యవసాయశాఖ డైరక్టరేట్‌కు సంబంధిత ఉన్నతాధికారుల నుంచి చర్చలకు ఎఇఓల నాయకులను రావాలని సమాచారం అందటంతో ఎఇఓల అడ్‌హక్ కమిటీ నుంచి చర్చలలో వారు పాల్గొన్నట్లు సమాచారం. అయితే బుధవారం రాత్రి వరకు వ్యవసాయ ఉన్నతాధికారుల నుంచి సమాచారం కోసం తూంకుంట పంక్షన్‌హాల్‌లోనే వారు మకాం వేసి ఉన్నట్లు, అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం వస్తుందన్న ఆశలో ఎఇఓలు ఎదురుచూపుల్లో ఉన్నట్లు సమాచారం. అయితే డిజిటల్ పంట సర్వే విషయంలో దేశవ్యాప్తంగ పలు రాష్ట్రాల్లో వివిధ యూనిట్స్‌కు, ఎజెన్సీలకు సర్వే కోసం ఇస్తే, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎఇఓలనే డిజిటల్ పంట సర్వే చేయాలని అనటంతో, గ్రామాల్లో సహాయకులు అంటూ లేకుండ ఏకంగ ఎలా సర్వే చేస్తామని పలువురు ఎఇఓలు ఆందోళనకు దిగినట్లు చెప్పవచ్చు. వెంటనే సస్పెన్షన్స్ ఎత్తివేయాలని, గ్రామాల్లో ఎఇఓలకు గ్రామ సహాయకులను ఇవ్వాలని కోరుతున్నట్లు వారు స్పష్టం చేశారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతి పొందాలి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** బాణాసంచా విక్రయాలు చేయడానికి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పర శురాం తెలిపారు. దీపావళీ సందర్భంగా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయదలచిన వారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించి నిబంధనల ప్రకారం అనుమతి పొందాలని ఆయన సూచించారు. అనుమతి లేకుండా బాణాసంచా అమ్మకాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

**పాపన్నపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త:** గుర్తు తెలియని లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం చోటుచేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని యూసఫ్‌పేట గ్రామానికి చెందిన మహమూద్ (65) బుధవారం పాపన్నపేట సంతకు ద్విచక్ర వాహనంపై వచ్చి సరుకులు కొనుగోలు చేసుకుని స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనగా మహమూద్ కింద పడిపోగా లారీ వ్యక్తిపై నుంచి ఆపకుండా వెళ్లిపోయాడన్నారు. విషయాన్ని గమనించిన ప్రజలు పాపన్నపేట పోలీసు ఠాణాకు సమాచారం అందించడంతో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎన్నాళ్ళీ ఈ నరక యాతన !

### దెబ్బతిన్న రోడ్లు.. ప్రమాదాల బారిన వాహనదారులు

**పెద్దేముల్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని ఆయా మార్గాలలో రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయి. రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. అంతేగాకుండా వాహనదారులు ప్రమాదాల బారిన పడి తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. ఫలితంగా కుటుంబం చిన్నాభిన్నమై దిక్కుతోచని స్తితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రతి నిత్యం ఎక్కడో ఓ చోట ప్రమాదాలు జరుగుతున్నపట్టించుకునేవారే కరువయ్యారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఖాంజాపూర్ గేటు నుంచి మన్‌సాన్‌పల్లి వరకు, కందనెల్లితాండా నుంచి ఓగులాపూర్ వరకు గల రోడ్లు గోతులు పడటంతో వాహనదారులు నరకాన్ని అనుభవిస్తున్నారు. గుంతలమయంగా మారిన రోడ్లలో కనీస మరమ్మత్తులుచేపట్టకపోవడంతో అవి మరింత పెద్దగా మారి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రొడ్డు భద్రత పట్ల సంబందిత అధికారులు అవగాహన కల్పిస్తున్నారేతప్పా రోడ్లను మాత్ర ము మరమ్మత్తులు చేయకపోవడం విడ్డూరమని పలువురు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు చూడని విధంగా రోడ్లు ఇంత దారుణంగాదెబ్బతిన్న సంబందిత అధికారులకు, పాలకులకు ఇవేమి కనిపించడంలేదా అని ప్రశ్నిస్తున్నారు. గుంతలు పడ్డ రోడ్లు మరమ్మత్తులు చేయకపోవడంతో దుమ్ము, దూళి కళ్ళలో పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి గుం తలమయంగా మారిన రోడ్లను మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



మంబాపూర్- ఖానాపూర్ వద్ద గుంతలు పడ్డ రోడ్డు

**ఆర్అండ్‌బి ఏఈ శ్రావన్ వివరణ :** రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని వాటి మరమ్మతులు చేపట్టరా అని ఏఈ శ్రావన్‌కు వివరణ అడుగగా ప్రస్తుతందెబ్బతిన్న రోడ్లకు తాత్కలిక (ప్యాచ్ వర్క్) మరమ్మత్తులు చేపడుతున్నామని అన్నారు. త్వరలో అంతారం సమీపంలోని బైపాస్ రొడ్డు నుంచి మారెపల్లి వరకు నూతన డబుల్ రోడ్డు నిర్మాణం, అనంతగిరి గుట్ట సమీపంలోని నంది విగ్రహం దగ్గర నుంచి తాండూరు వరకు రూ. 101 కోట్లతో నూతన రొడ్డు పనులను చేపడుతామని అన్నారు. మన:సాన్‌పల్లి, మంబాపూర్, కందనెల్లి గ్రామాల వద్ద నాలుగు లైన్ల రొడ్డు నిర్మాణం చేపట్టబోతున్నామని అన్నారు.